నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 16-11-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 83 పేజీలు:4 వెల: రూ.1/-

సైనిక్ స్కూళ్లను జాతికి అంకితం చేయనున్న ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఉత్తరప్రదేశ్ ఝాన్సీలోని నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అలుమ్ని అసోసియేషన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 19న ప్రారంభిస్తారని రక్షణ కార్యదర్శి అజయ్‌కుమార్ సోమవారం తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రారంభించనున్న 100 సైనిక్ స్కూల్స్‌తో సహా పలు ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని పేర్కొన్నారు. నవంబర్ 19న ప్రారంభించనున్న ఎన్‌సీసీ పూర్వ విద్యార్థుల సంఘంలో ఎంపీ నరేంద్ర మోడీ తొలి సభ్యుడిగా ఉంటారన్నారు. సరిహద్దు, కోస్టల్ జిల్లాల్లోని 1,283 పాఠశాలల్లో ఎన్‌సీసీ ఉంటుందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో 896 పాఠశాలలు, తీర ప్రాంతాల్లో 255, భారత వైమానిక దళం ఉన్న స్టేషన్లలో 132 ఉన్నాయని పేర్కొన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం : ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి

హైదరాబాద్ ,నవంబర్ 15: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన కరాటే రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు శాసన మండలి ఆవరణలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల క్రీడలను నిర్వహిస్తూ, క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తుందన్నారు. కరాటే, మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే విద్యను తప్పకుండా అభ్యసించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు భాను ప్రసాద రావు, ఎంఎస్ ప్రభాకర్ రావు, నాంపల్లి టీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరో లేఖ

హైదరాబాద్ ,నవంబర్ 15:హైదరాబాద్ : కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరో లేఖ రాసింది. కేఆర్ఎంబీ చైర్మన్‌కు తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుపై తెలంగాణ ఈఎన్సీ ఫిర్యాదు చేసింది. ఎలాంటి అనుమతుల్లేకుండానే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విస్తరణ పనులకు టెండర్లు పిలిచిందని ఫిర్యాదులో పేర్కొన్నది. విస్తరణ పనుల నిలిపివేతకు చర్యలు తీసుకోవాలని కేఆర్ఎంబీకి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై జంబో విమానంలో మోదీ ల్యాండింగ్..

న్యూఢిల్లీ, నవంబర్ 15: వైమానిక దళానికి చెందిన అ-130ఏ జంబో విమానంలో మోదీ విహరించనున్నారు. ఆ విమానం రేపు పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండింగ్ కానున్నది. ఉత్తరప్రదేశ్‌లోని 340 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్‌వేను రేపు ప్రారంభించనున్నారు. ఆ ప్రారంభోత్సవానికి మోదీ జంబో విమానంలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఆ హైవేపై వైమానిక దళ విమానాలు ల్యాండింగ్ రిహార్సల్స్ చేస్తున్న వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సుల్తాన్‌పూర్ జిల్లాలో ఉన్న సిమెంట్ ఎయిర్‌స్ట్రిప్‌పై సీ-130జే సూపర్ హెర్క్యూల్స్ రేపు ల్యాండ్ అవుతుందని భావిస్తున్నారు. మిరాజ్ 200, ఏఎన్-32 టర్బోప్రాప్, సుఖోయ్-30 విమానాలు ఇప్పటికే పూర్వాంచల్ హైవేపై విన్యాసాలు నిర్వహిస్తున్నాయి.

ఎస్సారెస్పీని సందర్శించిన జీఆర్ఎంబీ చైర్మన్

నిజామాబాద్, నవంబర్ 15: నీటిపారుదల శాఖ అధికారులతో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఎస్సారెస్పీ అతిథి గృహంలో నీటిపారుదల శాఖ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ క్రమాన్ని, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వదర ఉధృతంగా వచ్చే సమయంలో ఎగువ, దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంతాల పరిస్థితిపై సమీక్షించారు. ప్రాజెక్ట్ నీటివినియోగంలో ఉన్న సాంకేతిక, ఇతర సమస్యలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వారు నివేదికను తయారు చేస్తామన్నారు.

కాలువలతో అనుసంధానంగా ఉన్న ఎత్తి పోతల పథకాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. సింగూరు, నిజాంసాగర్, అలీసాగర్, ఎస్సారెస్పీ, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టుపైకి వెళ్లి వరద గేట్లను కాకతీయ, సరస్వతీ, వరద, లక్ష్మీ కాలువలను పరిశీలించారు.

ఆయన వెంట వైస్ చైర్మన్ కుటియాల్ ఎస్సారెస్పీ, నిజమాబాద్ చీఫ్ ఇంజినీర్లు సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, ఎస్ఈ జి.శ్రీనివాస్, ఈఈలు సి.పద్మిని, చక్రపాణి, కరుణాకర్, శంకర్, డీఈ నరేశ్, గణేష్, ఏఈఈ అక్తర్, మాధవి, సారిక, వంశీ, రవి, రామారావు తదితరులున్నారు.

భగవాన్ బిర్సా ముండా సేవలను కొనియాడిన గవర్నర్

హైదరాబాద్ ,నవంబర్ 15: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, గిరిజన యోధుడు భగవాన్ బిర్సా ముండా 146వ జయంతిని రాజ్ భవన్ సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజ్‌భవన్‌లోని చారిత్రక దర్బార్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి గవర్నర్ పుష్పాంజలి ఘటించారు.

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో భగవాన్ బిర్సా ముండా జరిపిన పోరును గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు. స్వాతంత్ర్య పోరులో అనమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి, త్యాగాలు చేసిన ఎందరో గిరిజన స్వాతంత్ర సమరయోధుల సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ తమిళిసై స్పష్టం చేశారు. గిరిజన స్వాతంత్య సమరయోధుల సేవలను భావితరాలకు తెలిసేవిధంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో మ్యూజియాలను నెలకొల్పాలని కేంద్రం నిర్ణయించడం శుభపరిణామం అని అన్నారు. గొప్ప చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపద కలిగిన గిరిజనుల సంప్రదాయాలను కళలను కాపాడాల్సిన విశిష్ట సంస్కృతి ఆవశ్యకతను గవర్నర్ వివరించారు.

రక్షణ, హోంశాఖ సెక్రెటరీల పదవీకాలం రెండేళ్లు పెంపు

న్యూఢిల్లీ, నవంబర్ 15: కేంద్ర రక్షణ, హోంశాఖ, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ సెక్రెటరీలతో పాటు ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ పదవీకాలాన్ని కేంద్రం రెండేళ్లు పెంచుతూ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంతకు ముందు సీబీఐ, ఈడీ డైరెక్టర్ల పదవీ కాలాన్ని పొడగించిన విషయం తెలిసిందే.

కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమని భావించిన సందర్భంలో రక్షణ శాఖ, హోంశాఖ, రా సెక్రెటరీ, సీబీఐ, ఈడీ డైరెక్టర్లకు కేంద్ర ప్రభుత్వం సర్వీసు పొడగింపు ఇవ్వొచ్చు.

అయితే, సర్వీసు పొడగింపునకు గల కారణాలు లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి ఉంటుంది.

2005 కేంద్ర ప్రభుత్వం కార్యదర్శులు, డైరెక్టర్లకు రెండేళ్ల పదవీకాలం పెంపును ఖరారు చేసింది. అయితే, కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చీఫ్‌ల పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు పెంచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు ఆర్డినెన్స్‌లపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదివారం సంతకాలు చేశారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌ను అభినందించిన కేటీఆర్

హైదరాబాద్ ,నవంబర్ 15:రాష్ట్ర గిరిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా అభినందించారు. ఆపదలో ఉన్న పిల్లలను ఆదుకునేందుకు బాల రక్షక్ వాహనాలను ప్రారంభించడాన్ని కేటీఆర్ ప్రశంసించారు. సీఎస్ఆర్ ప్రోగ్రాం కింద ఈ వాహనాలను కంట్రిబ్యూట్ చేసిన కార్పొరేట్స్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకొకటి చొప్పున 33 బాల రక్షక్ వాహనాలను నిన్న ప్రారంభించారు. 1098కి డయల్ చేస్తే వెంటనే ఆదుకునేలా ఏర్పాట్లు చేశారు.

థ్యాంక్స్ అన్న.. సత్యవతి రాథోడ్ ట్వీట్

మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌కు మంత్రి సత్యవతి రాథోడ్ రిప్లై ఇచ్చారు. థ్యాంక్స్ అన్న అంటూ ట్వీట్ చేశారు సత్యవతి రాథోడ్. సమర్థవంతమైన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనతో పాటు మీ మద్దతు, సలహాల ద్వారానే ఈ కార్యక్రమం సాధ్యమైందన్నారు. పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

కేరళలో కుంభవృష్టి.. ఆరు జిల్లాలకు ఆరంజ్ అలర్ట్..!

తిరువనంతపురం, నవంబర్ 15:: కేరళలో శనివారం రాత్రి నుంచి కుంభవృష్టి కురుస్తున్నది. దాంతో లోతట్టు ప్రాంతాలన్నీ నీటమునిగాయి.

మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉన్నదని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) తెలిపింది. ఈ నేపథ్యంలో ఐఎండీ కేరళలోని ఆరు జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీచేసింది.

ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీచేసిన జిల్లాల్లో ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిసూర్, కోజికోడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాలు ఉన్నాయి. ఈ ఆరు జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీచేసింది.

అదేవిధంగా, బంగాళాఖాతంలోని అండమాన్ దీవులవద్ద అల్పపీడనం ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. రేపటికల్లా ఈ అల్పపీడనం ఆగ్నేయ బంగాళాఖాతానికి విస్తరిస్తుందని పేర్కొన్నది. నవంబర్ 17 నాటికి వాయుగుండంగా మారి, నవంబర్ 18న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉన్నదని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

ఆదివాసీ స్వాతంత్ర పోరాటాలది ప్రత్యేక స్థానం

న్యూఢిల్లీ, నవంబర్ 15:భూమి, నీరు, అటవీ హక్కుల కోసం ప్రారంభమైన ఆదివాసీ గిరిజన ఉద్యమాలు మా ప్రాంతం మా రాజ్యం పేరుతో స్వాతంత్ర ఉద్యమానికి బాటలు వేశాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్ అప్కా నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సొంత పాలన కోసం అసమాన త్యాగాలతో పోరాడిన ఆదివాసీ యోధులు అనంతరం బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా కొనసాగిన మహోన్నత ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు. ఆ ఉద్యమాల చరిత్రకు గౌరవం దక్కాలని అభిలాష వ్యక్తంగా చేశారు. ఆ స్వాతంత్ర్య సమర యోధులను స్ఫూర్తిగా తీసుకొని నూతన భారతావనికి మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవంబరు 15న బిర్సాముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి), రీజినల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్వోబి) సంయుక్తంగా ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా "భారత స్వాతంత్రోద్యమం-గిరిజన స్వాతంత్ర ఉద్యమ యోధుల పాత్ర" అనే అంశంపై వెబినార్ నిర్వహించాయి. పీఐబీ డైరెక్టర్ శృతిపాటిల్ ప్రారంభోపన్యాసం చేయగా ముఖ్య వక్తగా పాల్గొన్న అప్కా నాగేశ్వరరావు రావు ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర ఉద్యమం 16వ శతాబ్దంలోనే ప్రారంభమైందని తెలిపారు. తెలంగాణలోని నిర్మల్ ప్రాంతంలో రాంజీగోండు తన రాజ్యంలో బ్రిటీషు వలసపాలకుల, నిజాం రాజు ఆంక్షలను వ్యతిరేకిస్తూ అసమాన పోరాటం చేశాడని గుర్తుచేశారు. అంతకు ముందు మధ్య భారతదేశంలో బిర్సా ముండా ఆధ్వర్యంలో కొన్ని లక్షల మంది తమ రాజ్యంలో తమ హక్కుల కోసం తిరుగుబాటు చేశారని తెలిపారు. బిర్సాముండాతోపాటు సంతాల్ తిరుగుబాటు, కోల్ తిరుగుబాట్లు బ్రిటీషు వలస పాలకుల్ని వణికించాయని వివరించారు. మహారాష్ట్ర, బీహార్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక ప్రాంతాలలో ఆదివాసీ రాజ్యాలు తమ సొంత పాలన కోసం వలస పాలకులపై గెరిల్లా తరహాలో పోరాటాలు చేశాయని తెలిపారు. అత్యాధునిక ఆయుధాలతో బ్రిటీషు సైన్యం దాడులు చేసినా వెనకడుగు వేయకుండా సంప్రదాయ ఆయుధాలతో ఆదివాసీ యోధులు పోరాడారని కొనియాడారు. 1857 తొలి స్వాతంత్ర సంగ్రామం కంటే ముందు కొనసాగిన ఈ పోరాటాలకు గుర్తింపు దక్కాలని అభిలాష వ్యక్తం చేశారు. తెలంగాణలో కురం భీం నేతృత్వంలో కొనసాగిన ఉద్యమం మా ప్రాంతం మా రాజ్యం పేరుతో సంపూర్ణ స్వాతంత్ర ఉద్యమానికి ప్రతీకగా నిలుస్తుందని తెలియజేశారు. కురం భీం త్యాగంతోనే ఆదివాసీ గిరిజన ప్రాంతాల సమస్యలపై నిజాం రాజు ప్రముఖ ఆంత్రోపాలజిస్టు హేమండార్ఫ్ తో అధ్యయనం చేయించి ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటుచేయడంతోపాటు భూములపై హక్కులు కల్పించాల్సి వచ్చిందన్నారు. ఈ వెబినార్‌లో పిఐబి, ఆర్.వో.బి అధికారులు, ఎన్.వై.కే, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రముఖ నవలా రచయిత్రి మన్నూ భండారి కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 15: ప్రముఖ నవలా రచయిత్రి మన్నూ భండారి (90) కన్నుమూశారు. హర్యానా రాష్ట్రం గుర్గావ్‌లోని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. హిందీ భాషలో ఎన్నో నవలలు రాసిన మన్నూ భండారి గత కొన్ని రోజులుగా వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారం క్రితం ఇన్‌ఫెక్షన్ సోకడంతో ఆమె కుమార్తె రచనా యాదవ్ నారాయణ హాస్పిటల్‌లో చేర్పించారు.

కాగా, మన్నూ భండారి 1931లో మధ్యప్రదేశ్‌లోని భాన్‌పురలో జన్మించారు. హిందీ ఫిక్షన్ రైటర్ రాజేంద్ర యాదవ్‌ను ఆమె వివాహం చేసుకున్నారు. ఆమె రాసిన యహీ సచ్ హై నవల ఆధారంగా 1974లో రజనీగంధ అనే సినిమా చేశారు. 1975లో ఈ సినిమాకు ఉత్తమ చిత్రం అవార్డుతోపాటు ఎన్నో అవార్డులు దక్కాయి. ఆప్‌కీ బంటీ, మహాభోజ్ అనే నవలలు ఆమె రాసిన నవలల్లో ప్రముఖమైనవి.

మహా పాదయాత్రలో అపశృతి

అమరావతి, నవంబర్ 15:ప్రకాశం జిల్లా కొండపి మండలం ఉప్పలపాడు రైతు మహా పాదయాత్రలో 15వరోజు అపశృతి చోటు చేసుకుంది. అమరావతి రైతు మహా పాదయాత్రకు భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఘన స్వాగతం పలికేందుకు జరుగుమల్లి మండలం చటుకుపాడు రైతులు వచ్చారు. పెద్ద పెద్ద బెలూన్స్ ఏర్పాటు చేసే తరుణంలో బెలూన్స్ కి గాలి ఎక్కుతుండగా సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కేంద్ర నిధులతో రాంజీగోండు స్మారక మ్యూజియం

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఆదివాసీ యోధుడు బిర్సాముండా జయంతి రోజున దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దినోత్సవం నిర్వహించడం ఆదివాసీ సమాజానికి దక్కిన గౌరవం, గుర్తింపుగా భావిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో ఇప్పటికే కురం భీం స్మారక మ్యూజియం నిర్మించగా త్వరలోనే కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో నిర్మల్‌లో రాంజీ గోండు స్మారక మ్యూజియం ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. నవంబరు 15న బిర్సాముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియం సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కురం భీం మనుమడు కురం సోనేరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. బిర్సాముండా, రాంజీగోండు, కురం భీం పోరాటాలు, త్యాగాలే నేటి గిరిజన ఆదివాసీ సమాజానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాయని కొనియాడారు. మా ప్రాంతం, మా వనరులు, మా రాజ్యం పేరుతో వారు చేసిన పోరాటాలకు గుర్తింపుగా నేడు విద్య, వైద్యంతోపాటు గిరిజన గ్రామాల అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కురం భీం మనుమడు కురం సోనేరావును సత్కరించారు. అనంతరం సోనేరావు మాట్లాడుతూ కురం భీం స్మారక మ్యూజియం నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కురం భీం, రాంజీగోండు పోరాటాలు స్వాతంత్ర పోరాటానికి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణగా నిలిచాయని భావిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తిస్తాయిలో ఆదివాసీ ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సాంస్కృతిక, పరిశోధన సంస్థ(అఖీడుఎ) ఆదివాసీ పోరాట యోధులు రాంజీ గోండు, కురం భీంల చరిత్రపై రూపొందించిన డాక్యుమెంటరీలను మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించి వీక్షించారు. గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుకొన్న విద్యార్థులలో 100 మందికిపైగా మంది ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీలతోపాటు, 60పైగా ఎంబీబీఎస్ అడ్మిషన్లు సాధించారని గిరిజన గురుకుల విద్యాసంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థలను మంత్రి చేతుల మీదుగా సత్కరించి అభినందించారు. కార్యక్రమానికి ఎఅఖీడుఎ డైరెక్టరు సర్వేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, జాయింట్ డైరెక్టర్లు సముజ్వల, కళ్యాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముంబైలో 1127 కేజీల డ్రగ్స్ సీజ్.. ఆంధ్రా నుంచి వచ్చాయన్న ఎన్సీబీ

ముంబై, నవంబర్ 15:(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు సరఫరా అయిన డ్రగ్స్‌ను భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు ముంబై నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) వెల్లడించింది. జలగావ్ జిల్లాకు ఈ డ్రగ్స్ వెళ్తున్నాయని, మార్గమధ్యంలో నాందేడ్ వద్ద అధికారులు ఈ డ్రగ్స్ సరఫరాను అడ్డుకున్నారని ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే వెల్లడించారు.

ముంబై ఎన్సీబీ అధికారులు 1127 కేజీల డ్రగ్స్‌ను సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ డ్రగ్స్ తీసుకొచ్చారు. ఇప్పటికి ఇద్దరినీ అరెస్టు చేశాం. వారిని కోర్టు ముందు హాజరుపరుస్తాం. దర్యాప్తు కొనసాగుతోంది' అని సమీర్ వాంఖడే తెలిపారు. ఈ కేసు విచారణ తర్వాత మరిన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

మెదక్, నవంబర్ 15:(ఎదురెదురుగా వచ్చి రెండు బైకులు ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన రామయంపేట పట్టణంలోని పాత జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన మన్నె ప్రవీణ్(35) తన స్వగ్రామం నుంచి రామాయాంపేటకు బైక్‌పై వస్తుండగా.. ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను అదుపుతప్పి ఢీ కొట్టాడు.

ఈ ప్రమాదంలో మన్నె ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాదిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చరిత్రలో నేటినిజం

ఉల్లాసముల ఊయలనగా
తెల్లకు బొగడంగ విశ్వ మెల్లయు గనగన్
"పుల్లెల గోపి చందు"కు
సుల్లా భ్యక్షుం డాసంగె ప్రాంతయు శంబున

(నవంబర్ 16న క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ జననం...)

-రాధశ్రీ
సెల్: 9494481210

భారత్‌కు భారం కానున్న స్థూలకాయం..!

('జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే' వివరాల ఆధారంగా)

భారతదేశవ్యాప్తంగా 15-49 ఏండ్ల వయస్సు కలిగిన స్త్రీ పురుషులలో స్థూలకాయం లేదా అధిక బరువు సమస్య దినదినం క్రమంగా పెరుగుతుండటం భారత భవిష్యత్తు ప్రజారోగ్యం ప్రమాదకరంగా మారనుందని తెలుస్తున్నది. 2019-20లో ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వివరాల ప్రకారం సర్వే చేసిన గుజరాత్, మహారాష్ట్ర లాంటి 6 రాష్ట్రాలు మినహ ఇతర 16 రాష్ట్రాలలో స్థూలకాయులు పెరుతుండడం గమనించారు. బాడీ మాస్ ఇండెక్స్ (బియంఐ) పరీక్షలతో నిర్ధారించే స్థూలకాయ సమస్య ఆంధ్రప్రదేశ్, గోవా, కర్నాటక, తెలంగాణ, కేరళ, హిమాచల్ లాంటి రాష్ట్రాల్లో దాదాపు 33.33 శాతం స్థూలకాయ సమస్య ఉందని అంచనా వేశారు. పురుషుల కన్న మహిళల్లో స్థూలకాయ సమస్య ఎక్కువగా కనిపించడం ఆశ్చర్యాన్ని, ఆలోచనలను రేకెత్తిస్తున్నది. అధిక మోతాదులో ఆహారం తీసుకోవడం, జంక్ ప్యాక్డ్ ఫుడ్ రుచులకు అలవాటు పడడం, సరైన ఆహార అలవాట్లు లేకపోవడంతో స్థూలకాయం పెరుగుతుందని తెలుస్తున్నది. కేరళలో 38 శాతం, ఆంధ్రప్రదేశ్/గోవాల్లో 36 శాతం, తెలంగాణలో 30 శాతం స్థూలకాయ సమస్య ఉందని అధ్యయనాలు తెలియజేస్తున్నారు.

కోవిడ్-19 మహమ్మారి వలె స్థూలకాయ సమస్య కూడా మరో విపత్తులో మారనుందనే హెచ్చరికలను వింటున్నాం. 2020లో స్థూలకాయ సమస్యలకు సంబంధి ప్రపంచవ్యాప్త మార్కెట్‌లో 263 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతోందని, 2027 వరకు ఈ ఖర్చులు 423 బిలియన్ డాలర్లకు పెరగవచ్చని అంచనా. వరల్డ్ ఒబేసిటీ ఫౌండేషన్ వివరాల ప్రకారం 2040 నాటికి 30 శాతం భారతీయులు స్థూలకాయ జాబితాలోకి చేరతారని తెలుస్తున్నది. శరీర శక్తి అవసరాలకు మించి ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామాలు లోపించడం, అసంబద్ధ జంక్/ప్యాకెట్ ఆహారం తీసుకోవడం లాంటి ఆహార అలవాట్లతో ఒబేసిటీ ఉద్భవిస్తోంది. స్థూలకాయ సమస్య నివారణకు సూపర్ ఫుడ్, మ్యాజిక్ మాత్రలు, ప్రత్యేక పరికరాలంటూ ఏమీ ఉండవని, శారీరక బరువు అదుపులో ఉండడం స్వల్పకాలిక జాగ్రత్తలు సరిపోవని, జీవితాంతం సులభ జీవనశైలిని పాటించాలని అర్థం చేసుకోవాలి. నిపుణుల సూచించిన ఆహార పదార్థాలను తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, సక్రమ హైడ్రేషన్, ఆరోగ్యకర నిద్ర లాంటి సరళ జీవనశైలితో స్థూలకాయ సమస్య సమసిపోతుందని వివరిస్తున్నారు. ఒక కెజీ కొవ్వు 7, 710 కిలో కాలరీల (సాధారణంగా కాలరీలు) శక్తికి సమానమని, బరువు తగ్గడానికి ప్రతి రోజు 500 కాలరీలకు సమానమైన ఆహారాలను తగ్గించి తీసుకున్నపుడు వారంలో 454 గ్రామ్‌ల శరీర బరువు తగ్గడం జరుగుతుందని విశ్లేషించారు. సత్వరమే బరువు తగ్గాలనే దురాలోచనలతో ఆహారాన్ని అతిగా తగ్గిస్తే (1,800 కాలరీల శక్తి సమాన ఆహారం) పోషకాల సమతుల్యత దెబ్బతిని తీవ్ర అనారోగ్యం కలుగుతుందని గుర్తుంచుకోవాలి.

స్థూలకాయ సంక్షోభం లోంచి బయట పడడానికి జీవితాంతం సక్రమ జీవనశైలిని పాటించాల్సిందే అని మరువరాదు. పరిమిత పరిమాణంలో ప్రతి రోజు (500-600 కాలరీల శక్తి లోపు) అల్పాహారం, మధ్యాన్న, రాత్రి భోజనాలు తీసుకోవాలి. మధ్యలో కొద్దిగా పండ్లు, డ్రై ఫ్రూట్స్, మజ్జిగ లాంటివి తీసుకోవచ్చు. గృహ వంటను మాత్రమే తీసుకోవాలి. జంక్/ప్రాకెట్ రుచులకు దూరంగా ఉండాలి, రోజు కనీసం 30-45 నిమిషాల వ్యాయామం చేస్తూ, 6-8 గంటల సమయం నిద్రకు కేటాయించాలి. పీచు పదార్థాలు కలిగిన ఆహారం ఉండేలా చూసుకుంటూ, టీ/కాఫీలను 2 సార్లకు కుదించాలి. ప్రతి రోజు ఒక కేజీ బరువుకు 30 మిలీ నీటిని తాగుతూ, కోవ్వులు/చెక్కర/ఉప్పు వాడకాన్ని తగ్గించాలి. శుభకార్యాలు, పార్టీల్లో ఆహారాలను మితంగా తీసుకోవడం మరువరాదు. సలాడ్లను మధ్య మధ్యలో తీసుకోవడం మంచి అలవాటని తెలుసుకోవాలి. నాలుక రుచులకు బానిసగా మారితే స్థూలకాయం బహుమతిగా లభిస్తుంది. బరువు తగ్గడానికి 80 శాతం ఆహార నియమాలు, 20 శాతం వ్యాయామం దేహదపడతాయి. బరువును అదుపులోకి తెచ్చిన తరువాత నిర్లక్ష్యం చేస్తే మళ్లీ బరువు పెరగడానికి ఎంతో సమయం పట్టదని గుర్తుంచుకోవాలి. శారీరక బరువు తగ్గడంతో పాటు ఎత్తుకు/వయసుకు సరైన బరువును కలిగి ఉండడం జీవితకాల జీవనశైలితో మాత్రమే సాధ్యపడుతుందని మరువరాదు. తేలికైన శరీరంతో ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో ఆయురారోగ్యాలతో సన్మార్గంలో సంచరిద్దాం. స్థూలకాయ సమస్యను తెలివిగా పెలిమేర్లు దాటేదాక తరిమేద్దాం

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి..!-జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

సంగారెడ్డి, నవంబర్ 15(నేటినిజం ప్రతినిధి) సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు.

అర్జీలకు సంబంధించి అయా శాఖల అధికారులనుతక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 65 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 25 రెవెన్యూకు సంబంధించినవి కాగా, మిగిలినవి వివిధ శాఖలకు సంబంధించినవని అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తపై స్పై కేసు.. 27 ఏళ్ల తర్వాత కొట్టేసిన కేరళ హైకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 15:గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొన్న ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణన్ కేసును కేరళ హైకోర్టు కొట్టేసింది. 1994లో గూఢచర్యం కేసులో నంబి నారాయణన్‌ను మాజీ పోలీసు అధికారి తప్పుగా ఇరికించిన ఘటనపై పిటిషన్ దాఖలైంది. తనపై నమోదైన కేసులో సీబీఐ దర్యాప్తును నంబి నారాయణన్ ప్రభావితం చేశారని ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు.

నంబి నారాయణన్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కి చెందిన అప్పటి దర్యాప్తు అధికారులతో కోట్లాది రూపాయల విలువైన భూ ఒప్పందాలు చేయడం ద్వారా ఏజెన్సీ దర్యాప్తును ప్రభావితం చేశారని కేరళ మాజీ పోలీసు అధికారి ఎస్ విజయన్ ఆరోపించారు. జస్టిస్ ఆర్ నారాయణ్ పిషార్డి ఎస్ విజయన్ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చారు.

1994లో నంబి నారాయణన్‌తో పాటు మరికొందరిని తప్పుగా ఇరికించారనే ఆరోపణలపై విజయన్‌తో పాటు మరో 17 మంది కేరళ మాజీ పోలీసులు, ఐబీ అధికారులపై సీబీఐ దర్యాప్తు చేసింది. తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లాలో అనేక ఎకరాల భూమికి సంబంధించిన ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లను తాను ట్రయల్ కోర్టు ముందు ఉంచానని.. ఇందులో నంబి నారాయణన్ , ఆయన కొడుకు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్‌లుగా చూపించారని విజయన్ హైకోర్టు ముందు వాదించారు.

నేటి నుంచి అయ్యప్పస్వామి వారి దర్శనాలు..కరోనా ఆంక్షలు తప్పనిసరి

హైదరాబాద్ ,నవంబర్ 15:చాలా రోజుల తర్వాత శబరిమల ఆలయం తెరుచుకోనుంది. నేటి సాయంత్రం 5గంటలకు దేవస్థానం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ గర్భగుడిని తెరవనున్నారు. రేపటి నుంచి అయ్యప్ప స్వామివారి దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు. కరోనా ఆంక్షల కారణంగా రోజుకు 30 వేల మంది భక్తులకు మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. శబరిమల దర్శనానికి వచ్చేవారు కరోనా నిబంధనాలు పాటించాల్సి ఉంటుంది. కేరళలో వైరస్ వ్యాప్తి ఇంకా తగ్గుముఖం పట్టకపోవడంతో కఠినమైన ఆంక్షలు విధించింది కేరళ ప్రభుత్వం. శబరిమల దర్శనానికి 72 గంటల ముందు ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించుకోవడం తప్పనిసరి చేసింది. నెగెటివ్ వచ్చిన వారికే దర్శనానికి అనుమతి లభిస్తుంది. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకుని ఉండాలి. దర్శనానికి వచ్చేవారు విధిగా తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని ట్రావెన్ కోర్ దేవస్థానం కోరింది. అయితే ఈసారి అయ్యప్ప భక్తులకు పంపానదిలో స్నానానికి అనుమతి ఇచ్చారు. స్వామివారి దర్శనం పూర్తయిన వెంటనే భక్తులు ఆలయ పరిసరాల నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. శబరిమలలో డిసెంబరు 26న మండల పూజ ముగుస్తుంది. డిసెంబరు 30న మకర విళక్కు కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. వచ్చే ఏడాది జనవరి 14న మకర జ్యోతి దర్శనం ఉంటుంది. జనవరి 20న ఆలయాన్ని మూసివేస్తారు.

'ఫిట్ ఇండియా క్విజ్ - 2021' లో విద్యార్థులు అర్హత సాధించేలా బహుళ అవకాశాలను అందించడానికి రెండు ప్రిలిమినరీ రౌండు

న్యూఢిల్లీ, నవంబర్ 15:'ఫిట్ ఇండియా క్విజ్ - 2021' లో ప్రిలిమినరీ రౌండ్‌లో విజేతలు డిసెంబర్ నెలలో జరిగే స్టేట్ రౌండ్‌లో పాల్గొంటారు.

రాష్ట్ర రౌండ్‌లో విజేతలు జనవరి - ఫిబ్రవరి 2022లో జరిగే జాతీయ స్థాయిలో పాల్గొంటారు. ఈ ఏడాది ప్రారంభంలో మొదలు పెట్టిన ఫిట్ ఇండియా క్విజ్-2021 మొదటి ఎడిషన్ ఇక రెండు ప్రిలిమినరీ రౌండ్‌లను కలిగి ఉంటుంది, తద్వారా విద్యార్థులు పరీక్షలో పాల్గొనడానికి ఒకటి లేదా రెండింటినీ ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

రెండు ప్రాథమిక రౌండ్ల తర్వాత, తదుపరి దశకు విద్యార్థులను షార్ట్‌లిస్ట్ చేయడానికి రెండు పరీక్షల ఫలితాలను కలిపి మెరిట్ జాబితాను రూపొందిస్తారు. ¬

ండుసార్లు పరీక్షకు హాజరైన వారి విషయంలో.. రెండు పరీక్షలలో అత్యుత్తమ మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. రెండవ ప్రిలిమినరీ రౌండ్ తేదీ మరియు సమయం త్వరలో ప్రకటించబడుతుంది. ప్రిలిమినరీ రౌండ్‌లో విజేతలు డిసెంబర్ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల రౌండ్‌లలో పాల్గొంటారు.

రాష్ట్ర రౌండ్‌లో విజేతలు జనవరి - ఫిబ్రవరి 2022లో జాతీయ స్థాయిలో పాల్గొంటారు. ప్రతి స్థాయిలో క్విజ్ విజేతలు భారతదేశం యొక్క 1వ ఫిట్ ఇండియా స్టేట్/జాతీయ స్థాయి క్విజ్ ఛాంపియన్‌గా పిలవబడే గౌరవంతో పాటుగా.. నగదు బహుమతులను గెలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. భారతదేశం గొప్ప క్రీడా చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, భారతదేశంలోని శతాబ్దాల నాటి స్వదేశీ క్రీడలు మరియు మన జాతీయ మరియు ప్రాంతీయ క్రీడా హీరోల గురించి తెలియ చెప్పడం ఈ క్విజ్ యొక్క ప్రధాన లక్ష్యం.

దిల్లీహాట్‌లో ఆది మహోత్సవాన్ని ప్రారంభించనున్న బిర్సా ముండా మనవడు సుఖ్‌రాం ముండా.

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఆజాదీ కా మహోత్సవ్‌ను పురస్కరించుకుని ప్రముఖ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా స్మృత్యర్థం గిరిజన వ్యవహారల మంత్రిత్వ శాఖకు చెందిన ట్రైబల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ లిమిటెడ్ (గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య - ట్రైఫెడ్), ఆది మహోత్సవ్ 2021ని నర్వహిస్తోంది. జాతీయ గిరిజన ఉత్సవమైన ఆది మహోత్సవ్‌ను నవంబర్ 17 నుంచి 30, 2021వరకు న్యూఢిల్లీలోని దిల్లీహాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాన్ని బిర్సా ముండా మనవడు సుఖ్‌రామ్ ముండా, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా నవంబర్ 16, 2021న సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి రేణుకా సింగ్, గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు, ట్రైఫెడ్ చైర్మన్ రామ్ సిన్హ్ రథ్వా గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు.

గిరిజన సంస్కృతి, హస్తకళలు, వంటలు, వాణిజ్య స్ఫూర్తిని వేడుకగా జరుపుకునే ఆది మహోత్సవ్ 2017లో ప్రారంభించిన విజయవంతమైన వార్షిక కార్యక్రమం. దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల సుసంపన్నమైన, వైవిధ్యమైన హస్తకళలు, సంస్కృతిని ఒకే చోటకు తీసుకువచ్చి ప్రజలకు పరిచయం చేసే ప్రయత్నమే ఈ ఉత్సవం.

దిల్లీ హాట్‌లో ఫిబ్రవరి 2021లో జరిగిన జాతీయ గిరిజన ఉత్సవంలో గిరిజన కళలు, హస్తకళలు, మందులు, మూలికా వైద్యులు (హీలర్స్), వంటకాలు, జానపద ప్రదర్శనలు జరిగాయి. ఇందులో దేశంలోని దాదాపు 20కి పైగా రాష్ట్రాల నుంచి వచ్చిన దాదాపు 100మంది గిరిజన చేతిపనివారు, కళాకారులు, వంటవారు పాల్గొని, సుసంపన్నమైన తమ సంప్రదాయాలను, సంస్కృతిని ప్రదర్శించారు.

నవంబర్ ఎడిషన్‌లో కూడా దేశం నలు మూలలకు చెందిన మన గిరిజన తెగల వైవిధ్యభరితమైన, సుసంపన్నమైన వారసత్వాన్ని తమ కళలు, హస్తకళలు, సహజ ఉత్పత్తులు, రుచికరమైన వంటకాల ప్రదర్శన జరుగనుంది. దాదాపు 200 దుకాణాలతో, తిరిగి 1000మంది గిరిజన చేతిపనుల వారు, కళాకారులు ఈ 15 రోజుల ఉత్సవంలో పాల్గొననున్నారు.

సహజసిద్ధమైన సరళతతో నిండిన గిరిజనుల కళలు కలకాలం ఆకర్షణీయంగా ఉంటాయి. విస్తృతమైన హస్తకళలో చేతితో నేసిన కాటన్, పట్టు వస్త్రాలు, నూలు, లోహంతో, టెర్రకోటా చేసిన వస్తువులు, పూసలతో చేసిన కళాకృతులు - అన్నింటినీ పరిరక్షించి, ప్రోత్సహించాలి.

జనజాతీయ గౌరవ దినోత్సవం సందర్భంగా రాంచీలో భగవాన్ బిర్సా ముండా స్మారక ఉద్యానం-స్వాతంత్ర్య యోధుల మ్యూజియంకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 15: భగవాన్ బిర్సా ముండా జయంతిని ఇకపై 'జనజాతీయ గౌరవ దినోత్సవం'గా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాంచీ నగరంలో 'భగవాన్ బిర్సా ముండా స్మారక ఉద్యానం-స్వాతంత్ర్య యోధుల మ్యూజియంను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, కొందరు కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ హాజరైనవారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ- ఈ స్వాతంత్ర్య అమృత కాలంలో భారత గిరిజన సంప్రదాయాలు, వీరగాథలకు మరింత అర్థవంతమూ.. ఘనమైన గుర్తింపు ఇవ్వాలని దేశం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. "ఇందులో భాగంగా నేటినుంచి ప్రతి సంవత్సరం భగవాన్ బిర్సా ముండా జన్మదినాన అంటే- నవంబర్ 15వ తేదీని 'జనజాతీయ గౌరవ దినోత్సవం'గా నిర్వహించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం'' అని ఈ చారిత్రక సందర్భంగాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రకటించారు.

ఇదే సందర్భంగా ఎవరి దృఢ సంకల్పంతో జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడిందో ఆ మహనీయుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయికి ప్రధాని ఘనంగా నివాళి అర్పించారు. "దేశాన్నేలే కేంద్ర ప్రభుత్వంలో గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన తొలి ప్రధానమంత్రి అటల్ గారే! అంతేకాకుండా దేశం అనుసరించే విధానాల్లో గిరిజనుల ప్రయోజనాలను అనుసంధానించారు'' అని శ్రీ మోదీ గుర్తుచేశారు. భగవాన్ బిర్సా ముండా స్మారక ఉద్యానం-స్వాతంత్ర్య యోధుల మ్యూజియం ప్రారంభించిన సందర్భంగా దేశంలోని గిరిజన సమాజంతోపాటు ప్రతి పౌరుడికీ ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. "ఈ మ్యూజియం వైవిధ్యభరిత మన గిరిజన సంస్కృతికి సజీవ వేదికగా మారి, స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరులు.. వీరనారుల పాత్రను వివరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

భగవాన్ బిర్సా ముండా దార్శనికత గురించి ప్రధాని ప్రసంగిస్తూ- ఆధునికత పేరిట భిన్నత్వం, ప్రాచీన గుర్తింపు, ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం సమాజ శ్రేయస్సుకు మార్గం కాదని భగవాన్ బిర్సాకు స్పష్టంగా తెలుసునన్నారు. అయితే, ఆధునిక విద్యకు గట్టి మద్దతుదారుగా తన సొంత సమాజంలోని రుగ్మతలను-లోటుపాట్లను ఎత్తిచూపగల ధైర్యమున్నవారని పేర్కొన్నారు. భారతదేశపు అధికారాన్ని, భారతదేశం కోసం నిర్ణయ శక్తిని భారతీయుల చేతుల్లోకి బదిలీ చేయడమే స్వాతంత్ర్య పోరాట లక్ష్యమని ప్రధానమంత్రి అన్నారు. అయితే, భారత గిరిజన సమాజం గుర్తింపును చెరిపేసే ఆలోచనకు వ్యతిరేకంగా ఉద్యమించడం కూడా 'ధర్తి ఆబా' (ఇలవేలుపు) ప్రాథమ్యాలలో భాగంగా ఉండేదని పేర్కొన్నారు. "భగవాన్ బిర్సా సమాజం కోసమే జీవించారు.. తన దేశం-సంస్కృతి కోసం జీవితాన్నే అర్పించారు.. అందుకే ఆయన మన విశ్వాసంలో.. మన ఆత్మలో నేటికీ దైవంగా నిలిచిపోయారు'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. 'ఆ ఇలవేలుపు ఎక్కువకాలం ఈ భూమిపై ఉండలేదుగానీ, జీవించిన అతికొద్ది సమయంలోనే ఈ దేశం కోసం చరిత్రను సంపూర్ణంగా లిఖించి, భవిష్యత్తరాలకు మార్గనిర్దేశం చేశారు" అని ప్రధానమంత్రి వివరించారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం,నవంబర్ 15:ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్య, ఆమె జీవిత సహచరుడు రాకృష్ణారెడ్డిలపై తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఏఐకెఎంఎస్, ఇఫ్టు, పిఐ ఎల్, పిడిఎస్ యుల ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏ ఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ? ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత రామకృష్ణ జీవిత విషయాలను, జ్ఞాపకాలను అతని భార్య, ఇతర సహచరులు రాసిన అనేక విషయాలను, పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పుస్తక రూపంలో ముద్రించారని తెలిపారు. దీనిని నేరంగా పరిగణిస్తూ సంధ్య, రామకృష్ణరెడ్డి ల పై కేసు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తన భర్తను, కొడుకును సమాజ మార్పుకోసం పేదల బ్రతుకుల్లో వెలుగునింపడం కోసం అంకితమిచ్చిన ఓ మహిళ తనభాదను, భావాలను ప్రజలతో పంచుకోవడం, నేరమా, అందుకు సహకరించడం నేరమా అని ప్రశ్నించారు.ప్రచురితమైన విషయాన్ని పుస్తక రూపంలో తేవడం ఎలానేరంవుతుందన్నారు. ప్రజల అభిమానం, ఆదరణ పొందిన వారి జీవితం గురించి తెలుసుకోవడం నేరంకాదని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ప్రగతిశీల మహిళ సంఘ నాయకురాలిగా పరిచయమైన సంధ్య ఎలా మావోయిస్టు అవుతుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తుందని విమర్శించారు. ప్రజలకోసం పనిచేసే ఓ తెలంగాణ ఉద్యమకారిణిపై కేసులు పెట్టడం ముఖ్యమంత్రి నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. తెలంగాణ పోరాటంలో నక్సలైట్ల ఎజెండాయే నాఏజెండా అని నమ్మబలికిన కేసీఆర్ అధికారం వచ్చిన తరువాత గత ప్రభుత్వాలకంటే నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆగ్రహం చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య మండల కార్యదర్శి భానోత్ సర్సింహ, ఇఫ్టూ నాయకులు మాధంశెట్టి నాగేశ్వరావు, పిఐఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు బోసగిరి మధు, దేవేందర్, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం..పురంధ్రీశ్వరి..

అమరావతి, నవంబర్ 15:బిజెపి పార్టీ ముఖ్య నేతలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. ఏపీలో బీజేపీ బలోపేతంపై చర్చ జరిపారు. వైసీపీ,టీడీపీలకు సమాన దూరం పాటించాలని అమిత్ షా తెలిపారు. జనసేనతో కలిసి అధికారాన్ని సాధించేందుకు ప్రణాళిక రూపొందించారని అమిత్ షా పార్టీ నేతలకి సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ విభజన బిల్లు అంశాలపై అమిత్ షాతో చర్చించాం అన్నారు బిజెపి మహిళా నేత పురంధ్రీశ్వరి. విభజన బిల్లులోని 80శాతానికి పైగా అంశాలు ఇప్పటికే కేంద్రం నెరవేర్చిందని పురంధ్రీశ్వరి అన్నారు. ఏపీలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగడం లేదన్నారు. దీనిపై కూడా పోరాటం చేస్తామన్నారు. ఏపీలో ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు.

వడ్ల కొనుగోలుపై మొండి వైఖరి వద్దు.. సర్కారు తీరుపై ఈటల కామెంట్స్..

హైదరాబాద్ ,నవంబర్ 15:ధాన్యం కొనబోమని కేంద్రం చెప్పడం లేదని.. ఉప్పుడు బియ్యానికి బదులుగా ముడి బియ్యం ఇవ్వమని చెబుతోందని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మొండి వైఖరికి పోకుండా.. రైతులకు అన్యాయం జరగకుండా ధాన్యం కొనుగోళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్?పై విమర్శలు గుప్పించారు.

దేశ వ్యాప్తంగా ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూసిన ఫలితం హుజూరాబాద్? ఉప ఎన్నిక అని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడినా.. అంతిమంగా ప్రజలు ధర్మాన్నే గెలిపించారని స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం చేయకుండా.. ప్రతి గింజా కొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ ?చేశారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఈటల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు సాంకేతికత సాయంతో.. నూకలు రాకుండా ధాన్యాన్ని ఆడించే మిల్లులు అందుబాటులోకి తీసుకురావాలని ఈటల అన్నారు. వరి వేస్తే ఉరి అని బెదిరింపులకు పోకుండా.. వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సూచనలు చేయాలని అభిప్రాయపడ్డారు. రాగులు, సజ్జలు, కొర్రలకు ప్రజల నుంచి డిమాండ్ ఉందని.. వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.బెదిరింపులకు పాల్పడ్డారుదళిత బంధు అమలు చేయడానికి నిధులు లేకనే.. ఆ పథకాన్ని ఆపడానికి తనపై తప్పుడు కథనాలు సృష్టించారని ఈటల ఆరోపించారు. హుజూరాబాద్? ఎన్నికల్లో తెరాసకు ఓటేయకపోతే పింఛను, సీఎం రిలీఫ్? ఫండ్? తదితర పథకాలు ఆగిపోతాయని బెదిరింపులకు పాల్పడ్డారని మండిపడ్డారు. పసుపు, కుంకుమ ఇచ్చి.. ఓటర్లతో ప్రమాణం చేయించుకున్నారని దుయ్యబట్టారు.

పాటతో ప్రయాణికులను ఆకట్టుకున్న ఆర్టీసీ డ్రైవర్..

హైదరాబాద్ ,నవంబర్ 15:ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సజ్జనార్ తనదైనశైలిలో దూసుకుపోతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా ట్విట్టర్ వేదికగా.. స్పందిస్తూ సజ్జనార్ ప్రయాణికులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నాగర్‌కర్నూల్ డిపోకు చెందిన డ్రైవర్ శాంతయ్య.. పాట పాడిన వీడియోను వీసీ సజ్జనార్ షేర్ చేశారు. శాంతయ్య పాట పాడి ప్రయాణికులను ఆకట్టుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని నాయినిపల్లి మైసమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం జాతర జరుగుతుంది. మైసమ్మను దర్శించుకునేందుకు పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. దీంతో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి డిపోల నుంచి ఈ ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపిస్తారు.

దీనిలో భాగంగా ఆదివారం.. నాగర్‌కర్నూల్ డిపోకు చెందిన డ్రైవర్ శాంతయ్య.. మైసమ్మ జాతరకు వచ్చే ప్రయాణికులను ఆకర్షించేందుకు పాట పాడి మైమరిపించారు. మైసమ్మ దేవత ప్రాశస్త్యాన్ని వివరిస్తూ.. శాంతయ్య పాటను ఆలపించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం.. సురక్షితమంటూ ప్రయాణికులకు వివరించారు. అయితే.. డ్రైవర్ పాడిన పాట వీడియోను.. ఆర్టీసీ

ఝార్ఖండ్ వాసులకు ఝార్ఖండ్ స్థాపనదినం నాడు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఝార్ ఖండ్ స్థాపన దినం సందర్భం లో ఆ రాష్ట్ర ప్రజల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ బిర్ సా ముండా గారి ఈ చరిత్రాత్మకమైన గడ్డ అభివృద్ధి మార్గం లో పురోగమించాలి అనే అభిలాష ను ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

"ఝార్ ఖండ్ రాష్ట్ర స్థాపన దినాన్ని పురస్కరించుకొని ఆ రాష్ట్రం నివాసులు అందరికీ చాలా చాలా శుభాకాంక్షలు. భగవాన్ బిర్ సా ముండా కు జన్మనిచ్చిన గడ్డ గా చరిత్రాత్మకమైన గుర్తింపు ను పొందినటువంటి, తనదైన ప్రత్యేక సంస్కృతి ని కలిగినటువంటి ఈ రాష్ట్రం అభివృద్ధి పథం లో పురోగమించాలని నేను కోరుకొంటున్నాను." అని పేర్కొన్నారు.

భగవాన్ బిర్ సాముండా గారి కి ఆయన జయంతి నాడు శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:భగవాన్ బిర్ సా ముండా గారి కి ఆయన జయంతి సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమరాని కి బలాన్ని ఇవ్వడం కోసం ఆయన అందించినటువంటి తోడ్పాటు ను, అలాగే ఆదివాసీ సమాజం యొక్క ప్రయోజనాల కోసం ఆయన జరిపిన పోరాటాన్ని శ్రీ నరేంద్ర మోదీ స్మరించుకొన్నారు.

"భగవాన్ బిర్ సా ముండా గారి కి ఆయన జయంతి నాడు ఇదే ఆదర పూర్వమైనటువంటి శ్రద్ధాంజలి. వారు స్వాతంత్ర్య సంగ్రామాని కి శక్తి ని అందించడం తో పాటు ఆదివాసీ సమాజం యొక్క హితాల ను రక్షించడం కోసం నిరంతరం సంఘర్షణ చేస్తూ వచ్చారు. దేశం కోసం ఆయన అందించిన తోడ్పాటు చిర స్మరణీయం గా ఉంటుంది." అని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ లతా మాధురి..

కోరుకొండ, నవంబర్ 15:: కోరుకొండ మండలం పశ్చిమగోసగూడెం ఎంపీటీసీ పదవికి మంగళవారం జరగనున్న పోలింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రాన్ని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా శాంతి భద్రతల అడిషనల్ ఎస్పీ లతా మాధురి పరిశీలించారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. ఉత్తర మండల డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్, ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు 20 మంది పోలీస్ కానిస్టేబుల్ లు నియమించి బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా సీతానగరం మండలం కాటవరం ఎంపిటిసి పదవికి జరుగుతున్న పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అడిషనల్ ఎస్పీ వెంట ఉత్తర మండల డి.ఎస్.పి, కడలి వెంకటేశ్వరరావు కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ శారదా సతీష్ ఉన్నారు.

సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి రాజీనామా

సిద్దిపేట, నవంబర్ 15: సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేశారు. వెంకట్రామిరెడ్డి ఐఏఎస్ ఉద్యోగం నుంచి స్వచ్ఛంద విరమణ చేశారు. తన రాజీనామా లేఖను తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు వెంకట్రామిరెడ్డి అందజేశారు. అనంతరం వెంకట్రామిరెడ్డి రాజీనామాను ప్రభుత్వం ఆమోదించి, ఉత్తర్వులు జారీ చేసింది.

వెంకట్రామిరెడ్డి స్వస్థలం పెద్దపల్లి జిల్లా ఓదెల. 1991లో గ్రూప్-1 ఆఫీసర్‌గా ప్రభుత్వ సర్వీసుల్లో వెంకట్రామిరెడ్డి చేరారు. బందర్, చిత్తూరు, తిరుపతిలో ఆర్డీవోగా పని చేశారు. మెదక్ జిల్లాలో డ్వామా పీడీగా సేవలందించారు. హుడా సెక్రటరీ, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా, సంగారెడ్డి, సిద్దిపేట కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఏడేండ్లు జేసీగా, కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి పని చేశారు

ప్రియాంక గాంధీకి వైరల్ ఫీవర్.. మొరాదాబాద్ పర్యటన రద్దు

లక్నో, నవంబర్ 15: కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వైరల్ ఫీవర్ బాధపడుతున్నారు. దీంతో సోమవారం మొరాదాబాద్ పర్యటన ఆకస్మికంగా వాయిదా పడిందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మొరాదాబాద్ రాంలీలా మైదానంలో నిర్వహించనున్న కాంగ్రెస్ ఆఫీసర్ల సదస్సులో ప్రసంగించాల్సి ఉన్నది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 12 జిల్లాల నుంచి ఆఫీస్ బేరర్లు హాజరయ్యారు.

ప్రియాంక గైర్హాజరుతో కాంగ్రెస్ యూపీ అధ్యక్షుడు అజయ్‌కుమార్ లల్లూ ఆమె సందేశాన్ని వినిపించారు. విపరీతమైన వైరల్ ఫీవర్ కారణంగా సమావేశానికి హాజరుకాలేకపోయారన్నారు. నిన్న తేలికపాటి జ్వరం ఉన్నప్పటికీ ఆమె బులంద్‌షహర్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ప్రియాంక రాకపోవడంతో నేతలు నిరాశకు గురయ్యారు. జ్వరం నుంచి కోలుకున్న అనంతరం మొరాదాబాద్ షెడ్యూల్ ప్రకటించనున్నారు.

ఆర్థిక సంవత్సరం 2021-22: పెరుగుతున్న పారిశ్రామిక వృద్ధి, నియంత్రిత ద్రవ్యోల్బణం మరియు బలమైన సేవల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15:సెప్టెంబరు, 2021 నెలకు సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఐఐపి) శీఘ్ర అంచనాల విడుదల పారిశ్రామిక ఉత్పత్తిలో స్థిరమైన పెరుగుదలను చూపుతోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఐఐపి, క్యూ1లో సగటున 121.3 నుండి క్యూ2లో 130.2 కి పెరిగింది. క్యూ2లో ఐఐపి ఇంకా ఎక్కువగానే ఉండేది, అయితే భారీ రుతుపవనాల కారణంగా మైనింగ్ కార్యకలాపాలకు ముఖ్యంగా బొగ్గుకు అంతరాయం కలిగింది, తత్ఫలితంగా విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడి మొత్తం ఉత్పత్తి సూచిక వృద్ధిని తగ్గించేసింది.

ఐఐపిలో ఉత్పాదక సూచిక స్థిరంగా ఉంది. అక్టోబర్, 2021లో తయారీ రంగం 55.9 కి చేరుకోవడం కోసం పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ)లో ఎనిమిది నెలల గరిష్ట స్థాయికి ప్రతిబింబించేలా తదుపరి నెలల్లో పెరిగే అవకాశం ఉంది.

క్యాపిటల్ గూడ్స్ ఇండెక్స్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరపు క్యూ1లో సగటున 74.0 నుంచి క్యూ2లో 91.7 కి పెట్టుబడిలో గణనీయమైన రికవరీని సాధించింది.

2021-22 ఆర్థిక సంవత్సరంలో వినియోగం పెరగడం ద్వారా పెట్టుబడి ప్రేరేపితమయ్యే స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి, ఎందుకంటే వినియోగదారు డ్యూరబుల్స్ ఇండెక్స్ ఖి1లో 91.7 నుండి క్యూ2లో 121.2కి పెరిగింది, అయితే వినియోగదారు నాన్-డ్యూరబుల్స్ ఇండెక్స్ కూడా రెండు త్రైమాసికాల్లో 139.1 నుండి 146.9కి పెరిగింది.

అక్టోబరు 2021 నెల వినియోగదారుల ధరల సూచిక (సిపిఐ) సంఖ్యల విడుదల వార్షిక వినియోగదారు ధరల ద్రవ్యోల్బణం తగ్గుదల ఇప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరంలో క్రమంగా సర్దుబాటయిందని సూచిస్తోంది. వార్షిక సిపిఐ ద్రవ్యోల్బణం క్యూ1లో 5.6 శాతం నుండి క్యూ2లో 5.1 శాతానికి తగ్గింది మరియు 2021-22 ఆర్థిక సంవత్సరం అక్టోబర్‌లో 4.5 శాతానికి తగ్గింది.

అదేవిధంగా, వినియోగదారుల ఆహార ధరల ద్రవ్యోల్బణం (సిఎఫ్పిఐ) 2021-22 ఆర్థిక సంవత్సరపు క్యూ1లో 4.0 శాతం నుంచి క్యూ2లో 2.6 శాతానికి మరియు అక్టోబరులో 0.8 శాతానికి తగ్గింది.

ఈ-వే బిల్లులు, విద్యుత్ వినియోగం మరియు జిఎస్టి వసూళ్లతో సహా అనేక హై ఫ్రీక్వెన్సీ ఇండికేటర్‌ల తాజా స్థాయిలలో ప్రతిబింబించినట్లుగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్యాచరణ స్థాయిలు క్రమంగా పెరుగుతున్నాయి. జిఎస్టి వసూళ్లు 2021-22 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి చెంది, వృద్ధి పునరుద్ధరణ పటిష్టతను ప్రతిబింబిస్తూ, అక్టోబర్, 2021లో దాని రెండవ అత్యధిక నెలవారీ వసూళ్లైన రూ.1.3 లక్షల కోట్లకు చేరుకుంది. అక్టోబర్ 2021లో ట్రాక్టర్ విక్రయాలు రికార్డు స్థాయిలో 1,15,615 యూనిట్లకు చేరాయి, సెప్టెంబర్ 2021 వాల్యూమ్‌ల కంటే 25 % ఎక్కువ, ఇది వ్యవసాయ రంగంలో స్థిరమైన వృద్ధిని సూచిస్తుంది.

పిఎంఐ సేవలు అక్టోబర్, 2021లో దశాబ్దాల గరిష్ట స్థాయి 58.4కి చేరుకున్నాయి, మహమ్మారి బలహీనపడటంతో కాంటాక్ట్ ఆధారిత సేవల రంగంలో బలమైన పునరుద్ధరణను సూచిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరపు క్యూ1లో విశ్రాంతి గమ్యస్థానాలలో సగటు హోటల్ ఆక్యుపెన్సీ రేటు 55 శాతం నుండి క్యూ2లో 60 శాతానికి పైగా పెరగడం సేవా రంగం ఆశావాదాన్ని నొక్కి చెబుతోంది.

2021-22 ఆర్థిక సంవత్సరం అక్టోబర్‌లో వరుసగా ఏడవ నెలలో 30 బిలియన్ డాలర్లు దాటిన భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎగుమతులు వృద్ధి ఇంజిన్‌గా కనిపిస్తున్నాయి. సంచిత ప్రాతిపదికన, ఏప్రిల్-అక్టోబర్‌లో భారతదేశ సరుకుల ఎగుమతులు 232.58 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి, ఇది 2019లో ఇదే కాలంలో 54.5% పెరిగింది.

2021-22 ఆర్థిక సంవత్సరంలో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల బకాయి క్రెడిట్ క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా రిటైల్ క్రెడిట్ ఆర్థిక వ్యవస్థలో వినియోగాన్ని పటిష్టం చేసే సూచనగా గణనీయంగా పెరుగుతోంది. సిబిల్ ప్రకారం, ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నందున 2021 ఫిబ్రవరి, అక్టోబర్ మధ్య విచారణ వాల్యూమ్‌లు 54 శాతం పెరిగాయి.

ఏఎస్ఐ కుటుంబానికి సైబరాబాద్ సీపీ ఆర్థిక సహాయం



హైదరాబాద్ ,నవంబర్ 15:సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తిస్తూ.. రోడ్డు ప్రమాదంలో మరణించిన మహ్మద్ రవూఫ్ కుటుంబ సభ్యులకు సోమవారం తన కార్యాలయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆర్థిక సహాయం అందజేశారు. సీపీ తన చేతుల మీదుగా చెక్కును ఏఎస్ ఐ కుటుంబ సభ్యులకు అందజేశారు. దుల పల్లి చౌరస్తా లో మహ్మద్ రవూఫ్ విధులు నిర్వర్తిస్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన క్వాలిస్ వాహనీ బలంగా ఢీకొట్టగా మహ్మద్ రవూఫ్ తల కు బలమైన గాయమై మరణించారు. ఈ సందర్భంగా సీపీ ఏఎస్ ఐ మహ్మద్ రవూఫ్ కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. భద్రతా నిధుల నుంచి ఏఎస్ఐ రావూఫ్ కుటుంబ ము సభ్యులకు రూ. 7,88,240 చెక్కును సీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబ రా బాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ రియా జ్, సైబరాబాద్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మేకిన్ ఇండియా, గతిశక్తి పథకాలు ఉక్కు రంగం వృద్ధిలో కీలక చోదకాలుగా ఉండనున్నాయన్న ఉక్కు మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఉక్కు వినియోగం అన్న అంశంపై గుజరాత్ లోని నర్మద జిల్లా, కేవడియాలో ఉక్కు మంత్రిత్వ శాఖకు పార్లమెంటు సభ్యులతో కూడిన సలహా మండలి (కన్సల్టేటివ్ కమిటీ) సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఉక్కు శాఖ మంత్రి రామచంద్ర ప్రసాద్ సింగ్ అధ్యక్షత వహించారు. మౌలిక సదుపాయాలు, నిర్మాణం, ఇంజినీరింగ్, ప్యాకేజింగ్, ఆటోమొబైల్, రక్షణ వంటి కీలక రంగాలలో ఉక్కు ప్రధాన సాధకమైనందున భారతదేశ పారిశ్రామికాభివృద్ధిలో ఉక్కు విశేష పాత్రను పోషిస్తోందని మంత్రి తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు, వినియోగదారుగా అవతరించింది. ఆర్థిక సంవత్సరం 2020-21లో, మొత్తం తయారు అయిన (ఫినిష్డ్) ఉక్కు వినియోగం 96.2 మిలియన్ టన్నులు కాగా, 2024-25 నాటికి అది 160 మిలియన్ టన్నులను, 2030-31నాటికి 250 ఎంటీలను చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దేశీయంగా ఉక్కు ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచేందుకు, అదే సమయంలో దేశీయ డిమాండ్‌ను, ఉక్కు వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోంది. నిర్మాణ, మౌలిక సదుపాయాల రంగాలే భారీ స్థాయిలో ఉక్కును వినియోగిస్తూ, ఉక్కు వినియోగాన్ని పెంచేందుకు నిరంతర చోదకంగా ఉంటాయి. రానున్న ఐదు సంవత్సరాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై రూ. 100 లక్షల కోట్ల పెట్టుబడి ప్రణాళికకు పూరకంగా ప్రభుత్వం ఇటీవలే గతిశక్తి మాస్టర్ ప్రణాళికను ప్రకటించింది. ఇది దేశంలో ఉక్కు వినియోగాన్ని మరింత ప్రోత్సహించనుంది.

పార్లమెంటు సభ్యులు ఉక్కు రంగానికి సంబంధించి ముఖ్యమైన సూచనలు చేయడమే కాకుండా, దేశంలో ఉక్కు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చొరవల గురించి ప్రస్తావించారు. పార్లమెంటు సభ్యులు - జనార్దన్ సింగ్ సిగ్రివాల్, బిద్యుత్ బరన్ మహతో, సతీష్ చంద్ర దూబే, అఖిలేష్ ప్రసాద్ సింగ్, చంద్ర ప్రకాష్ చౌదరి, సప్తగిరి శంకర్ ఉలాక, ప్రతాపరావ్ గోవింద్ రావ్ పాటిల్ చిఖలేకర్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రఘునందన్ వ్యాఖ్యలు అర్థరహితం

సంగారెడ్డి, నవంబర్ 15: ఈటల రాజేందర్‌కు చెందిన జమున హేచరీస్‌పై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం జిల్లాలోని అందోల్ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. హేచరీస్ ఏర్పాటు చేసిన భూముల్లో తమ సీలింగ్ భూములున్నాయి.

మాకు ఈటల అన్యాయం చేశారని ఫిర్యాదు చేయడంతోనే అధికారులు భూములు సర్వే చేపట్టాలని నిర్ణయించారన్నారు. ఈటల రాజేందర్ ఈ విషయంపై కోర్టును ఆశ్రయించగా భూముల విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగనప్పుడు భూములు సర్వే చేస్తే మీకు ఏంటి నష్టమంటూ కోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చిందన్నారు. అయితే కరోనా కారణంగా అప్పుడూ భూముల సర్వే నిలిచిపోయిందని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. ఇప్పుడూ భూములు సర్వే జరుగుతున్నదని చెప్పారు.

ఇవన్నీ మరిచి బీజేపీ నేతలు ఉప ఎన్నికల్లో ఈటల విజయం సాధించడంతో ఆయనపై కక్షసాధింపుగా భూములు సర్వే చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అనడం మతిలేని చర్య అన్నారు. మరీ ఇంతా దిగజారుడు రాజీకీయం చేయకూడదని బీజేపీ నేతలకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హితువు పలికారు. ప్రధాని, యూపీ సీఎంను ప్రశ్నించిన

శ్రీశైల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు..

శ్రీశైలం, నవంబర్ 15: కార్తీక సోమవారం సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మందితో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం భక్తులు కృష్ణా నదిలో స్నానాలు చేసి.. కార్తీక దీపాలు వదిలారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఉదయం 3.30గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి.. ఆలయ శుద్ధి, ప్రదోషకాల పూజలు నిర్వహించారు. 5.30 గంటలకు స్వామి, అమ్మవార్ల దర్శనాలకు భక్తులను అనుమతించారు.

గర్భాలయంలో స్పర్శ దర్శనాలను నిలిపివేశారు. శీఘ్ర, అతి శీఘ్ర, ఉచిత క్యూలైన్లలో భారీగా భక్తులు బారులు తీరగా.. దర్శనానికి దాదాపు రెండు గంటల వరకు సమయం పట్టిందని అధికారులు పేర్కొన్నారు. క్యూలైన్లలో భక్తులకు పాలు, అల్పాహారం అందించారు. అలాగే ఉదయం 10.30 గంటల భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. కార్తీక మాసం సందర్భంగా ఉత్తరమాడ వీధి, గంగాధర మండపం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. పలువురు భక్తులు లక్ష వొత్తుల నోములు సైతం నిర్వహించుకున్నారు. సుమారు 30వేల మందికిపైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

ఏపీలో విషాదం.. కృష్ణా నదిలో ముగ్గురు గల్లంతు

కృష్ణా, నవంబర్ 15: ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలో విషాదం నెలకొంది. సోమవారం ఉదయం తోటవల్లూరు వద్ద కృష్ణా నదిలోకి పది మంది ఈతకెళ్లారు. ఇందులో ముగ్గురు గల్లంతు అయ్యారు. ఇద్దరి మృతదేహాలు గల్లంతు కాగా, మరొకరి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

మృతులను గోరిపార్తి శివనాగరాజు(20), గోరిపార్తి పవన్(18)గా పోలీసులు గుర్తించారు. గల్లంతైన మరో వ్యక్తిని నరేంద్రగా పోలీసులు నిర్ధారించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

వైఎస్ షర్మిల నిరుద్యోగ దీక్ష వాయిదా..

అమరావతి, నవంబర్ 15:వైఎస్ ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజా ప్రస్థానం పేరుతో పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంతో షర్మిల పాదయాత్రకు బ్రేక్ పడింది. ఈ క్రమంలోనే రేపటి మంగళవారం జరగబోయే నిరుద్యోగ నిరహా దీక్షను తాత్కాలికంగా వాయిదా వేసినట్టుగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశాయి. పోలీసుల అనుమతి లేనందునే వాయిదా వేస్తున్నట్టుగా వైఎస్సార్‌టీపీ వర్గాలు వెల్లడించాయి. కోడ్ ముగిసిన వెంటనే నిరుద్యోగ నిరహార దీక్ష, రైతు వేదన దీక్ష, ప్రజా ప్రస్థానం ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

గ్రామాల్లో ఆరోగ్య సేవలను విస్తరించాలి: డాక్టర్ ఎం.సుహాసిని..

మచిలీపట్నం, నవంబర్ 15: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు సిబ్బంది సమిష్టిగా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి శ్రీమతి డాక్టర్ ఎం.సుహాసిని అన్నారు. మచిలీపట్నం డిఎంహెచ్ వో కార్యాలయంలో సోమవారం మచిలీపట్నం గుడివాడ డివిజన్ల వైద్యులు, ప్రోగ్రాం అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్షి జరిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ శ్రీమతి డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలన్నారు. గర్భిణీలు వివరాలను ఎప్పటికప్పుడు ఆర్ సిహెచ్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. మాతాశిశు మరణాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అందించే అన్ని రకాల వైద్య కార్యక్రమాల వివరాలను సకాలంలో వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు.

కొవిడ్ వైరస్ వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు, వ్యాక్సిన్ ప్రక్రియను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాన్స్ ప్రోగ్రామును విజయవంతం చేయాలన్నారు. ఎన్సీడీ ,సర్వే ఫీవర్ సర్వే లపై దృష్టి పెట్టాలన్నారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేసేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు అందిస్తూనే డాక్టర్లు గ్రామాల్లో కూడా పర్యటించి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. మాతాశిశు మరణాల నివారణపై కృషి చేయాలన్నారు .న్యూ బార్న్ వీక్ లో భాగంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యం కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా శిక్షణ విభాగం ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అమృత, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాశీలో అన్నపూర్ణ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించిన యూపీ సీఎం



వారణాసి, నవంబర్ 15:: ఉత్తరప్రదేశ్‌లోని కాశీ విశ్వనాథుడి ఆలయంలో ఇవాళ మాతా అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని ప్రతిష్టంచారు. వందేళ్ల క్రితం కాశీ ఆలయం నుంచి చోరీ అయిన ఈ విగ్రహాన్ని ఇటీవల కెనడా నుంచి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇవాళ ఆ అరుదైన అన్నపూర్ణ విగ్రహాన్ని ప్రతిష్టించారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీకి చేరుకున్న ఆ విగ్రహాన్ని.. కాశీ తీసుకువచ్చేందుకు యాత్రను కూడా చేపట్టారు. అన్నపూర్ణ దేవి విగ్రహాన్ని ఇండియాకు తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి యూపీ సీఎం థ్యాంక్స్ తెలిపారు. 108 ఏళ్ల తర్వాత అన్నపూర్ణ విగ్రహం కాశీకి మళ్లీ వచ్చింది, ఈ క్రెడిట్ అంతా కాశీ ఎంపీతో పాటు ప్రధాని మోదీకి దక్కుతుందని, కాశీ ప్రజల తరపున, రాష్ట్రం తరపున ప్రధానికి ధన్యవాదాలు చెబుతున్నట్లు సీఎం యోగి తెలిపారు. అత్యంత అరుదైన 18వ శతాబ్దానికి చెందిన అన్నపూర్ణ విగ్రహం 17 సెమీ ఎత్తు, 9 సెమీ వెడల్పుతో ఉంది. కేంద్ర మంత్రి కిషణ్‌రెడ్డి ఆ విగ్రహాన్ని యూపీ ప్రభుత్వానికి అప్పగించారు.

అవి నవ్వుకునే మాటలు.. పట్టించుకోవాల్సిన అవసరం లేదు

న్యూఢిల్లీ, నవంబర్ 15:దేశానికి స్వాతంత్ర్యం 1947లో రాలేదని, 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత వచ్చిందని ఇటీవల కంగనా రనౌత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించేందుకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ (ఔతిబితిబష్ట ఐబీఎజీతీ నీని ఐజీనిణజీనిజీ) నిరాకరించారు. మీడియా ప్రతినిధులు స్వాతంత్ర్యం గురించి సంజనా చేసిన వ్యాఖ్యలను నితీశ్ కుమార్ ముందు ప్రస్తావించగా ఆయన తేలిగ్గా తీసిపారేశారు. ఆమె వ్యాఖ్యలకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని, అవి నవ్వుకుని వదిలేయాల్సిన మాటలని వ్యాఖ్యానించారు.

ఇలాంటి వ్యాఖ్యలను ఎవరైనా ఎలా ప్రచురిస్తారు..? అలా ప్రచురించడంలో అర్థం ఏముంది..? ఆ వ్యాఖ్యలను పట్టించుకోవాలా..? వాటిపై దృష్టి సారించాలా..? మన దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందనేది తెలియనిది ఎవరు..? ఇలాంటి వ్యాఖ్యలకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. అవి కేవలం నవ్వుకునే మాటలు. పబ్లిసిటీ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు. వాటిని నేను పట్టించుకోను. ఇలాంటివి నాకు నచ్చవు కూడా అని బీహార్ సీఎం వ్యాఖ్యానించారు.

మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్‌గా ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్ పేరు మార్పు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రక్షణ శాఖ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్ పేరును మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్ గా మార్చినట్లు రక్షణ శాఖ శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. సంస్థ పేరును మారుస్తూ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి 2001 నవంబర్ 15న ఆవిష్కరించారు. ఏకాభిప్రాయంతో ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్ పేరును మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనలైసెస్ గా మార్చినట్లు శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సంస్థ చైర్మన్ గా రక్షణ శాఖ మంత్రి వ్యవహరిస్తున్నారు. రక్షణ రంగానికి దివంగత పారికర్ చేసిన సేవలకు గుర్తింపుగా సంస్థకు ఆయన పేరు పెట్టాలని సంస్థ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. సంస్థ 57వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని నిర్ణయాన్ని అమలులోకి తేవడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్ రక్షణ శాఖ మంత్రిగా దివంగత మనోహర్ పారికర్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. రక్షణ మంత్రిగా మనోహర్ పారికర్ సంస్థ అభివృద్ధికి కృషి చేసారని అన్నారు. మనోహర్ పారికర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న శ్రీ రాజ్‌నాథ్ సింగ్ రక్షణ రంగం పట్ల పూర్తి అవగాహనతో ఆయన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. స్వదేశీకరణకు, రాజకీయ-సైనిక సమ్మేళన అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పారికర్ అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. " సాయుధ దళాలకు పారికర్ ఆలోచనాత్మక నాయకత్వాన్ని అందించారు. ఉరీ ఘటన తర్వాత 2016లో జరిగిన ఉగ్రవాద నిరోధక దాడుల్లో ఆయన నాయకత్వ లక్షణాలు కనబరిచారు, సాయుధ బలగాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' నిర్ణయం తీసుకున్నారు. ఆయన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయి' అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీ-ఐడీఎస్ఎకి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. గత ఆరు దశాబ్దాలలో రక్షణ, భద్రత, అంతర్జాతీయ సంబంధాలు సంస్థ అత్యుత్తమంగా నిలిచించిందని అన్నారు. అనేక దేశాలకు విద్యావంతులు, ప్రతిభావంతులను ఒక వేదిక మీదకు తెచ్చిన ఒక ప్రత్యేకమైన సంస్థగా ఎంపీ-ఐడీఎస్ఎ గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.' సంస్థ నిర్వహించిన మేధోమథన సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు 21వ శతాబ్ద సవాళ్ళను ఎదుర్కోవడానికి సహకరించే విధంగా పాలకులు నిర్ణయాలు తీసుకోవడానికి సహకరించాయి. తన ప్రచురణల ద్వారా సంస్థ అనేక మందికి చేరువ అయ్యింది. లక్ష్యాలను సాధించి మరింత అభివృద్ధి సాధించడానికి సంస్థ నిరంతరం కృషి చేస్తోంది' అని రక్షణ మంత్రి అన్నారు.

వేగంగా మారుతున్న అంతర్జాతీయ భద్రతా రంగ అంశాలు, కోవిడ్-19 లాంటి కనిపించని శత్రువు రూపంలో ఎదురవుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా ఉండాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. దేశ రక్షణ, భద్రత అంశాలలో ఎంపీ-ఐడీఎస్ఎ నూతన ఆలోచనలతో ముందుకు వస్తుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. "మీరందరూ సాంప్రదాయ యుద్ధం కళల నుంచి మానవ అవసరం లేని నాన్-కాంటాక్ట్ , హైబ్రిడ్ యుద్ధ కళలను అభ్యసిస్తున్నారు. వీటితో పాటు సమగ్ర జాతీయ భద్రతతో పాటు అత్యాధునిక సాంకేతిక సామర్థ్యం,తో విభిన్న నైపుణ్యం కలిగిన నిపుణులను సిద్ధం చేయడానికి దేశం ఆర్థికంగా బలపడడానికి కృషి చేయాల్సి ఉంటుంది" అని ఆయన అన్నారు.

దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండే భద్రతకు సంబంధించిన అంశాలపై మరింత లోతుగా ఆలోచించాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు, పటిష్టమైన సామర్థ్యం గల దేశ నిర్మాణానికి దోహదపడే పరిశోధన, విధాన నిర్ణయాల రంగాలలో నూతన వినూత్న ఆలోచనలపై దృష్టి సారించాలని ఆయన సంస్థ పరిశోధకులకు సూచించారు. ప్రభుత్వ పరంగా దీనికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా గ్రిడ్ తో అనుసంధానించిన 100 కేడబ్ల్యు సోలార్ పవర్ ప్లాంటును మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ భవనాల భవనాలపై సోలార్ రూఫ్-టాప్ ప్లాంట్‌లను ప్రోత్సహించడానికి నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ రూపొందించిన పథకం కింద దీనిని నెలకొల్పారు. సోలార్ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుంచి 1,41,540 యూనిట్లను ఆదా చేసింది, దీని ఫలితంగా సంవత్సరానికి14 లక్షల రూపాయలకు పైగా ఆదా అవుతుంది. ఇంధన భద్రత కోసం సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించిన మంత్రి ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం స్వచ్ఛమైన ఇంధనాన్ని ప్రోత్సహించాలనే ప్రభుత్వ నిబద్ధతకు సోలార్ ప్లాంట్ నిదర్శనమని అన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సంస్థ లో ఓపెన్ ఎయిర్ జిమ్‌ను కూడా ప్రారంభించారు. దీనిని ఒక ముఖ్యమైన కార్యక్రమంగా పేర్కొన్న మంత్రి మహమ్మారి సమయంలో ఆరోగ్యం మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. "ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమంలో టీకాలు తీసుకున్న వారి సంఖ్య 100 కోట్లు దాటింది. అయితే, ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉంటే కోవిడ్ -19 ను కలిసి ఎదుర్కొని విజయం సాధించడానికి వీలవుతుంది. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది' అని ఆయన చెప్పారు. ఎటువంటి అదనపు ఆర్థిక భారం లేకుండా ఎంపీ-ఐడీఎస్ఎ స్థానిక ఆర్మీ స్టేషన్‌ల మధ్య సమన్వయంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు.

దేశ రక్షణ, భద్రత, విదేశాంగ విధానం మరియు వ్యూహాత్మక ఆవశ్యకత కి సంబంధించిన సంస్థ నిపుణులు రచించిన పుస్తకాలను కూడా మంత్రి ఆవిష్కరించారు.

తన స్వాగత ఉపన్యాసంలో ఎంపీ-ఐడీఎస్ఎ డైరెక్టర్ జనరల్ సుజన్ ఆర్ చినోయ్ రక్షణ, భద్రత మరియు అంతర్జాతీయ సంబంధాలు రంగంలో సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. సంస్థ అభివృద్ధికి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. దార్శనికత కలిగిన నాయకుడిగా దేశానికి పారికర్ చేసిన అపారమైన కృషికి గుర్తింపుగా, నివాళిగా ఇన్‌స్టిట్యూట్ కు ఆయన పేరు పెట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సంస్థ సీనియర్ అధికారులు, పరిశోధకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిమ్స్‌లో సర్వర్ డౌన్.. ఇబ్బందిపడ్డ ఔట్ పేషెంట్లు..

హైదరాబాద్ ,నవంబర్ 15:హైదరాబాద్‌లోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో సాంకేతిక కారణాల వల్ల సర్వర్లు డౌన్ అయ్యాయి. దీంతో ఔట్ పేషెంట్ విభాగంలో ట్రీట్మెంట్ కోసం వచ్చిన వాళ్లంతా చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దాదాపు 3 గంటలకు పైగా సర్వర్లు మొరాయించడంతో ప్రిస్క్రిప్షన్, డాక్టర్ కన్సల్టెన్సీ చీటీలు రాయడంలో ఆలస్యం అయ్యింది.

దీంతో గంటలపాటు ఔట్ పేషెంట్ విభాగంలో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురైంది. అంతే కాకుండా వాటర్ ఫెసిలిటీ కూడా సక్రమంగా లేదని, దీంతో బయట షాపుల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉత్తర్ ప్రదేశ్‌ను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 నవంబర్ 16న ఉత్తర్ ప్రదేశ్ ను సందర్శించనున్నారు. సుమారు గా మధ్యాహ్నం ఒంటి గంటన్నర వేళ కు సుల్తాన్ పుర్ జిల్లా లోని కర్ వల్ ఖీరీ లో పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్- వే ను ఆయన ప్రారంభిస్తారు.

ఈ కార్యక్రమం ముగిసిన ప్రారంభం అనంతరం, ప్రధాన మంత్రి సుల్తాన్ పుర్ జిల్లా లో ఎక్స్ ప్రెస్- వే లో భాగం గా నిర్మాణం జరిగినటువంటి 3.2 కిలో మీటర్ ల పొడవైన ఎయర్ స్ట్రిప్ లో భారతీయ వాయు సేన నిర్వహించే ఎయర్ షో ను కూడా వీక్షించనున్నారు. అత్యవసర స్థితి లో భారతీయ వాయు సేన యొక్క యుద్ధ విమానాలు నింగి కి ఎగరడం కోసం/ నేల మీదకు దిగడం కోసం ఎయర్ స్ట్రిప్ ను ఏర్పాటు చేయడమైంది.

పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్- వే పొడవు 341 కిలో మీటర్ లుగా ఉంది. ఇది లఖ్ నవూ-సుల్తాన్ పుర్ రోడ్డు (ఎన్ హెచ్-731) లో గల చౌదాసరాయ్ గ్రామం నుంచి మొదలవుతుంది. ఇది యుపి-బిహార్ సరిహద్దు నుంచి 18 కి.మీ. ల తూర్పు దిక్కు న నంబరు 31 జాతీయ రహదారి ని ఆనుకొని ఉన్నటువంటి హైదరియా గ్రామం లో సమాప్తం అవుతుంది. ఈ ఎక్స్ ప్రెస్- వే లో 6-దోవ లు ఉన్నాయి; దీనిని రాబోయే కాలం లో 8-దోవల వరకు పొడిగించేందుకు వీలు ఉంది. దాదాపు గా 22,500 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నిర్మించిన ఈ పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్- వే వల్ల ఉత్తర్ ప్రదేశ్ లోని తూర్పు ప్రాంతం, ప్రత్యేకించి లఖ్ నవూ, బారాబంకీ, అమేఠీ, అయోధ్య, సుల్తాన్ పుర్, ఆమ్బేడ్ కర్ నగర్, ఆజంగఢ్, మవూ, ఇంకా గాజీపుర్ జిల్లా ల ఆర్థికాభివృద్ధి కి ప్రోత్సాహం లభించనుంది.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానంపై ఆర్. డి. ఓ కు వినతిపత్రం సమర్పణ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాలని పాలక వర్గంలోని ఆరుగురు వార్డు సభ్యులు సోమవారం వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి వి.లీల కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ అభివృద్ధికి సహకరించడం లేదని,గ్రామ అభివృద్ధి జరగడం లేదని, విచారణ చేపట్టి, అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాలని ఆర్. డి. ఓ కు వినతిపత్రాన్ని సమర్పించారు.

ధాన్యం కొనుగోలు చేయాలని టిడిపి నాయకుల వినతి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్వో కు రైతులు పండించిన వరి ధ్యానం కోనుగోలు చేయాలని పార్లమెంటు ప్రధానకార్యదర్శి పులి రాంబాబు అద్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమం లో పార్లమెంటు ప్రధానకార్యదర్శి మచ్చ ఆంజనేయులు , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ , పార్లమెంట్ ఎస్టీ సేల్ అధ్యక్షులు సూర్యనాయక్ , పార్లమేంట్ చేనేత విభాగం అధ్యక్షులు రిక్కమల్లే మనోజ్ కుమార్ , రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎండీ వలిమహ్మద్ , ఎస్సీ సేల్ ప్రధానకార్యదర్శి మిద్దే ప్రకాష్ , ఏల్లరేడ్డిపేట మండల అధ్యక్షులు నారాయణ గౌడ్ , వీర్నపల్లి మండల అధ్యక్షులు పర్మాల మల్లేష్ యాదవ్ , తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు రాంరెడ్డి , అధికార ప్రతినిధి పంజ బాలరాజు , పట్టణ అధికార ప్రతినిధి ఎండీ ఆయుబ్ ఖాన్ , కార్మిక విభాగం అధ్యక్షులు మేరు సుదర్షన్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే కన్నుమూత పట్ల సంతాపం తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:రచయిత, చరిత్రకారుడు, రంగస్థల ప్రముఖుడు శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రగాఢ దుఃఖాన్ని వ్యక్తం చేశారు. ఆయన రాబోయే తరాలవారి ని ఛత్రపతి శివాజీ మహారాజ్ తో జతపరచడం లో శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే తోడ్పాటు ను గుర్తు కు తెచ్చుకున్నారు. శ్రీ నరేంద్ర మోదీ కొన్ని నెలల కిందట ఆయన శతాబ్ది సంవత్సరాల సంబంధి కార్యక్రమంలో తాను చేసిన ప్రసంగాన్ని కూడా పోస్ట్ చేశారు.

"నాకు కలిగిన బాధ మాటల లో వ్యక్తం చేయలేనటువంటిది గా ఉంది. శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే మరణం చరిత్ర మరియు సంస్కృతి రంగాల లో ఓ పెద్ద లోటు ఏర్పడిపోయింది. ఆయన తోడ్పాటు కు గాను ధన్యవాదాలు; ఈ తోడ్పాటు కారణం గా భావి తరాలు ఛత్రపతి శివాజీ మహారాజ్ తో మరింత అనుబంధాన్ని ఏర్పరచుకొంటాయి. వారి ఇతర తోడ్పాటుల ను కూడా స్మరించుకోవడం జరుగుతుంది.

శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే వేకవంతులు. ఆయన చమత్కారి కూడాను; ఆయన కు భారతదేశం చరిత్ర ను గురించి చాలా బాగా తెలుసును. ఏళ్ల తరబడి నాకు ఆయన తో కలసి చాలా సమీపం నుంచి మాటామంతీ జరిపే గౌరవం దక్కింది. కొన్ని నెల ల క్రితం ఆయన శతాబ్ది సంవత్సర సంబంధి కార్యక్రమాన్ని ఉద్దేశించి నేను శ్రీ శివ్ శాహీర్ బాబాసాహెబ్ పురందరే తన యొక్క విస్తృత కార్యాల కారణం గా జీవించే ఉంటారు. ఈ దు:ఖ ఘడియ లో ఆయన కుటుంబాని కి. ఆయన అసంఖ్యాక అభిమాన వర్గాల కు కలిగిన వేదన లో నేను సైతం పాలుపంచుకొంటున్నాను. ఓమ్ శాంతి." అని పేర్కొన్నారు.

రైతులు లాభదాయక పంటలపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే క్రాంతికిరణ్

సంగారెడ్డి, నవంబర్ 15: రాష్ట్రంలో పప్పుదినుసులు, నూనెగింజలు ప్రజల అవసరానికి, ఉత్పత్తికి మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది. దీన్ని గుర్తించి రైతులు యాసంగీ సీజన్‌లో వరికి బదులు పప్పులు, నూనెగింజలు..ఇతర లాభాదాయక పంటలపై దృష్టి పెట్టాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు.

వానాకాలంలో రైతులు పెద్ద మొత్తంలో వరి సాగు చేశారు. అయితే ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం పక్షపాతధణిని అవలంబిస్తుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులు తలెత్తినా రాష్ట్ర ప్రభుత్వం రైతులుకు ఇబ్బందులు రాకుండా వరస క్రమంలో ధాన్యం కొంటున్నదని చెప్పారు.

ఇలాంటి ఇబ్బందుల మధ్య మళ్లీ రైతులు వరి సాగుచేయడంతో ఇంకా ఇబ్బంది పాడాల్సి ఉంటుందన్నారు. అంతే కాకుండా వరుసగా ఒకే పంట సాగు చేయడంతో భూములు దెబ్బతింటాయన్నారు.

ఇప్పటి నుంచి రైతులు ఒకే రకమైన పంటల సాగుపై దృష్టి పెట్టకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే కొత్త పంటలను సాగుచేసే విధానానికి సిద్ధం కావాలని సూచించారు.

రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని వ్యవసాయ అధికారులు సైతం రైతులకు లాభదాయక పంటలపై తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఇప్పుడూ అందుబాటులో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవాలన్నారు.

రైతులు తమ పొలాల్లో వేరుశనగ, శనగ, ఆవాలు, నువ్వులు, కుసుమ, ఆముదం, పెసర, మినుము, పొద్దుతిరుగుడు, జొన్న తదితర సంప్రదాయ పంటలు వేసి మంచి లాభాలు పొందాలని సూచించారు.

తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జి రాజేశం గౌడ్ ను సోమవారం వేములవాడ గౌడ సంఘం వారుమర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు అనంతరం వేములవాడ ఎల్లమ్మ గుడి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలంటూ వినతిపత్రాన్ని ఇచ్చారు .రాజేశం గౌడ్ ను కలిసిన వారిలో వేములవాడ గౌడ సంఘం అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,సుం పు నూరి మల్లేశం గౌడ్ పులి రాంబాబు గౌడ్ జువాజి చంద్రశేఖర్, ,వస్తాదుల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

పిల్లల దత్తత అనేది చట్టబద్ధంగా ఉండాలి..

హన్మకొండ, నవంబర్ 15: మాతృత్వం ఒక వరం అందుకు చట్ట బద్ధమైన దత్తత మరో మార్గమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కే.దామోదర్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం హనుమకొండ కంచరకుంటలోని శిశు గృహంలో ప్రమోషన్ ఆఫ్ లీగల్ అడాప్షన్ పై అవగాహన కార్యక్రమం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా దామోదర్ పాల్గొని మాట్లాడారు.

పిల్లలు లేని దంపతులు పిల్లల కోసం బంధువులు తెలిసిన వారి ద్వారా చట్ట బద్ధం కానీ దత్తత తీసుకుంటున్నారని అన్నారు. దత్తత పేరుతో పిల్లలను అమ్మడం కొనడం నేరమని చట్ట బద్ధంగా ఇప్పుడు దత్తత మార్గం సులువని చట్ట బద్ధ దత్తత కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కేర్.ఎన్ఐసీ.ఇన్ ద్వారా వివరాలను పొందుపరచినట్లైతే కేంద్ర దత్తత వనరుల విభాగం కోర్టు ద్వారా దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు.

జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఏ ప్రయోజనం కోసమైనా బాలుడు లేదా బాలికను అమ్మటం కొనడం నేరమని అందుకు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. నర్సింగ్ హోం ప్రసూతి గృహంలో పనిచేసే వారు ఎవరైనా బాల బాలికల విషయంలో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే మూడు నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.బాలల న్యాయ చట్టం 2015 కేంద్ర దత్తత వనరుల విభాగం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని పూర్తి వివరాలకు బాల రక్షా భవన్, శిశు గృహ అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారు దత్తత తీసుకున్న 25 కుటుంబాలకు చెందిన తల్లితండ్రులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో శిశుగృహ మేనేజర్ దూడం నగేష్,కౌన్సిలర్ అనుముల మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య పాల్గొన్నారు.

మహిళల,విద్యార్థినుల,బాలల భద్రత , రక్షణ షీ-టీమ్స్ లక్ష్యం షీ టీమ్ ఎస్సై సౌమ్య

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ షీ టీం బృందం సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ పార్క్ పక్కన గలా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీమ్ యొక్క ఉపయోగాలు,ఎవరైనా మహిళలు వేధింపులకు గురై నప్పుడు షీ టీమ్ ను ఏవిదంగా సంప్రదించాలి,షీ టీం కంప్లెయింట్ కోడ్ గురించి జిల్లా షీ టీమ్ బృధం అవగాహన కల్పించారు.×ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్.ఐ సౌమ్య మాట్లాడుతూ..ఎవరైనా విద్యార్థినులు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీమ్ నెంబర్ 7901132113 కిఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యనీగా ఉంచుతామని అన్నారుఅలాగే షీ టీం కంప్లెంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీ టీం కంప్లెంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో ఆర్టీసీ బస్ లలో, బస్ స్టాండ్ లలో, రైల్వే స్టేషన్లు, సినిమా హాల్ లు, స్కూల్స్, కళాశాలలు,ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లా లో ఎవరైనా బాధిత మహిళలు షీ టీం కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూ ఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా స్టబిబిజూబ://నతీ.బిబజూనీశ్రీతిఇవ. ణనీల. తిని అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్ మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ టీం సాఫ్టవేర్ ఐటీ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే ఐటీ సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీ టీం కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు..అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

షీ-టీమ్ నిరంతరం డేగ కళ్ళతో మహిళ భద్రత రక్షణ కొరకు పని చేస్తున్నాయని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్.ఐసౌమ్య ,ఏ. ఎస్.ఐ ప్రమిల హెడ్ కానిస్టేబుల్ శంకర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు..

ఇండ్లలో దొంగతనం

మంచిర్యాల, నవంబర్ 15: జిల్లా కేంద్రంలో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న భార్యాభర్తలను మంచిర్యాల పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం జిల్లా కేంద్రలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ అఖిల్ మహాజన్ పూర్తి వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లికి చెందిన తాళ్ళపల్లి ప్రసాద్, ధనలక్ష్మి కొన్నేండ్ల క్రితం విజయవాడలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం మంచిర్యాలకు తిరిగి వచ్చి ఇక్బాల్ అహ్మద్ నగర్‌లో రూమ్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ధనలక్ష్మి గాజులు అమ్ముతుండగా, ప్రసాద్ మంచిర్యాల బస్టాండ్‌లో కూల్‌డ్రింక్స్ అమ్ముతూ జీవిస్తున్నారు. వ్యాపారంలో వచ్చే ఆదాయం జల్సాలకు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలో ప్రసాద్ తాళం వేసి ఉన్న ఇండ్లను పగలు సమయంలో గుర్తించేవాడు. రాత్రి వేళల్లో భార్యాభర్తలిద్దరూ కలిసి తాళాలు పగులగొట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలను చోరి చేసేవారు. అయితే భార్య చోరీలకు పాల్పడుతుంటే.. భర్తేమో ఆ ఇంటి బయట కాపలా ఉండేవాడు. ఇటీవల స్థానిక మార్కెట్ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహి స్తున్న పోలీసులకు వీరు అనుమానంగా కనిపించడంతో వారిని పట్టుకుని విచారించగా నేరాలు ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.4 లక్షల విలువ గల బంగారు, వెండి ఆభరణాలు, రూ. 9 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ బీ నారాయణ, ఎస్ఐలు డీ కిరణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, దేవయ్య, ఏఎస్ఐ

ఖాదీమనే మిల్లత్ ఆధ్వర్యంలో 100 మంది వితంతువులకు రగ్గులు పంపిణీ

కరీంనగర్, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): ఖాదీమనే మిల్లత్ కార్యదర్శి సమద్ నవాబ్ తరపున 100 మంది వితంతువులకు చలికాలం దృష్ట్యా ఉన్ని రగ్గులను (బ్లాంకెట్లను) ఖాదీమనే మిల్లత్ కరీంనగర్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి జిల్లా మహిళా.. బాలల సంరక్షణ అధికారిణి పర్వీన్.. మాట్లాడుతూ సమాజంలో మహిళల..బాలల హక్కులకు భంగం కలిగినప్పుడు తనను సంప్రదించాలని..పేదవారికి ఉచిత న్యాయ సహాయమైన చేసేందుకు సిద్ధమన్నారు. బాలికలని చిన్నచూపు చూడొద్దని.. ఉన్నత విద్య అందించాలని కోరారు. న్యూ పల్స్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ఘియాసోద్దీన